విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com కర్నూలు, బుధవారం 19, ఫిబ్రవరి 2025

రీ సర్వేని పరిశీలించిన ఆర్డిఓ

విశాలాంధ్ర–యాడికి: గుంతకల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ యాడికి మండలం చందన రెవెన్యూ గ్రామంలోని దయ్యాలమడుగు గ్రామ సర్వేనెంబర్ 435లో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించి సర్వే గ్రామ టీమ్లకు సలహాలు సూచనలు తెలియజేశారు గ్రామ రైతులకు కూడా రీ సర్వే ప్రాముఖ్యతను తెలియజేస్తూ భూమికి గల ఏ సమస్య అయినా రీ సర్వేలో పరిష్కరించుకోవడానికి అవకాశం కలదని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే గుంతకల్లు చంద్రశేఖర్ రెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ రాజ్ కుమార్, మండల సర్వేయర్ శేష సాయి, గ్రామ రెవెన్యూ అధికారులు నరసింహ రాజు మరియు రాందాస్, గ్రామ సర్వే రాజశేఖర్ రెడ్డి ఇతర ఇతర సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జేఎన్టీయూఏ వీసీగా ఆచార్య సుదర్శన రావు నియామకం

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (అనంతపురం) ఉపకులపతిగా ఆచార్య హెచ్.సుదర్శన్ రావును నియమిస్తూ గవర్నర్ మంగళవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు జారీ చేశారు. 1983లో జేఎన్టీయూ అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, 1986లో ఎంటెక్ పూర్తిచేసి.. తొలి ర్యాంకు కైవసం చేసుకునేలా విద్యనభ్యసించి, తనదైన ముద్ర వేసుకున్నారు. 1996లో పీహెచ్డీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ముంబై, 37 సంవత్సరాలుగా బోధనా రంగంలో అనుభవం, 215 జాతీయ అంతర్జాతీయ ప్రచురణలు, ఆవిష్కరణలు, విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకను వెలికి తీసి సమాజ అభ్యున్నతకు తోడ్పాటును అందించారు. గతంలో పరిపాలన జేఎన్టీయూ రెక్టార్, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్గా పనిచేశారు. అధ్యాపక బృందం, బోధ నేతర ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

పెరటి కోళ్ల పంపిణీ..

విశాలాంధ్ర–నార్పల : మండల కేంద్రంలోని మండల మహిళా సంఘాల సభ్యులకు మంగళవారం వెలుగు కార్యాలయంలో పెరటి కోళ్లల్ని పంపిణీ చేశారు. జీవనోపాధి కింద కోళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగానే మన నార్పల మండలానికి 25 యూనిట్లు కోళ్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ వైద్యులు రమేష్రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ఉపేంద్ర, ఏపీఎం తిప్పమ్మ, వెటర్నరీ వైద్యులు గోవిందరాజు, వెలుగు సిబ్బంది వివోఏలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర–బొమ్మనహాల్: బీసీ కార్పొరేషన్ రుణాలు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 21, 22వ తేదీల్లో మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు బొమ్మనహాళ్ ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. 47 యూనిట్లు మంజూరు కాగా 322 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో తెలిపారు. లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు బ్యాంకర్లతో కలిసి తీసుకున్నట్లు తెలిపారు. 21న దర్గాహెనూర్, ఉద్దేహాల్, గొడిసెలపల్లి కెనరా బ్యాంక్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు 22న డీ.హీరేహాల్, బొమ్మనహాల్ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, కర్ణాటక బ్యాంకులో పరిధిలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు బొమ్మనహాల్ మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో చెప్పారు. ఇంటర్వ్యూలకు లబ్ధిదారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

ఉచితంగా కంటి అద్దాల పంపిణీ

విశాలాంధ్ర–యాడికి: మండల పరిధిలో వేములపాడు గ్రామం వద్ద ఉన్న కేజీబీవీ బాలికల విద్యాలయంలో యాడికి పట్టణం లోని నెంబర్ 2 పాఠశాలలో, ఇతర పాఠశాలలలో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులలో 49 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు అందచేశారు. కేజీబీవీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ కొమ్ము నిర్మల, ఉపాధ్యాయనీలు జీ.జ్యోతి, పీ.మహేశ్వరి, ఏఎన్ఎం లక్ష్మి నారాయణమ్మ, ప్రధానోపాధ్యాయులు టీ.ఇందిరమ్మ, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న.పెద్దన్న పాల్గొన్నారు.

రుణ దరఖాస్తుల పరిశీలన

విశాలాంధ్ర–శింగనమల : మండల వ్యాప్తంగా బీపీఎల్ కుటుంబాలకు చెందిన బీసీ, రెడ్డి, కమ్మ, కాపు, కమ్మరి, శాలివాహన, నిరుద్యోగ అభ్యర్థులు రుణాలు మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్న పలువురు నిరుద్యోగ యువత సర్టిఫికెట్లను పరిశీలన చేసినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం మండల పరిధిలోని వెంకటాంపల్లి కెనరా బ్యాంకు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్లూరు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు గార్లదిన్నె పరిధిలో నమోదు చేసుకున్న అభ్యర్థులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు దారుల విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు పరిశీలన చేసినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు.

కణేకల్లో అంగన్వాడీలకు శిక్షణ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర–కణేకల్లు : కణేకల్ గ్రామంలో మంగళవారం జ్ఞాన జ్యోతి కార్యక్రమం ద్వారా ప్రథమ్ వారి సహకారం తో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సమగ్ర శిక్షణ, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సపోర్టింగ్ ఆంధ్ర, ఆంధ్ర లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రోగ్రాం 120 రోజుల జ్ఞాన జ్యోతి సర్టిఫికెట్ కోర్సు ట్రైనింగ్ అంగన్వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ బలోపేతం చేయడానికి కళ్యాణదుర్గం ప్రాజెక్టు, కణేకల్ ప్రాజెక్టులలో నాలుగు మండలాల్లోనూ హై స్కూల్స్లో ఆరు రోజులపాటు శిక్షణ తరగతులు కార్యక్రమం నిర్వహించనున్నారు. మండల విద్యాశాఖ అధికారి, లక్ష్మన్న సీడీపీఓ ఆధ్వర్యంలో సూపర్వైజర్లు, డిఆర్పీలు శిక్షణ తీసుకున్న వీరు అంగన్వాడీ టీచర్స్కు శిక్షణ ఇస్తారు. మొదటి విడత 18 నుంచి 20 వరకు రెండవ విడత 22 నుంచి 25 వరకు శిక్షణ ఉంటుంది. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. డిఆర్పీలుగా శిక్షణ తీసుకున్న ఎస్జీటీ టీచర్స్ కె.ఓబన్న, డి.అనిల్, జై.రామాంజనేయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమ, గీత శాంత పాల్గొన్నారు.క్షణకు

కార్మికులు సమ్మె విరమించుకోండి

వేతనం బకాయిల కోసం కృషి చేస్తా : ఎమ్మెల్యే సురేంద్రబాబు

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం : శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న వాటర్ మెన్, సూపర్వైజర్లు, ఇతర కార్మికులు మంగళవారం నుండి సమ్మెలోకి దిగారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కార్మిక నాయకులను తన ఇంటికి పులిపించి చర్చించారు. పంప్ హౌస్ వద్ద మంగళవారం సాయంత్రం కార్మికులను కలిసి వారి బాధలను విన్నారు. ఆరు నెలలుగా తమకు వేతనాలు అందడం లేదని, బకాయిలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం, మడకశిర, హిందూపురం, ఉరవకొండ నియోజకవర్గంలో సుమారు 650 మంది కార్మికులు శ్రీరామరెడ్డి తాగునీటి పథకం లో పనిచేస్తున్నారు. వీళ్ళందరికీ సకాలంలో వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమ్మెలోకి వెళ్లడం గ్రామీణ ప్రాంతాల్లోని వారికి తాగునీటి కష్టాలు తలెత్తడం పరిపాటిగా మారిందని తెలుసుకున్న ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సంబంధిత ఇంజనీర్లతో చర్చించారు. కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చొరవ తీసుకొని సమ్మె విరమించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రామ్మోహన్ చౌదరి మోరేపల్లి మల్లికా ర్జున కార్మిక సంఘం నాయకులు ఓబులు, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీస్ అధికారుల సమస్యలు పరిష్కరించండి ..

ఎస్పీకి జిల్లా పోలీస్ రిటైర్డ్ అధికారుల వినతి

విశాలాంధ్ర–అనంతపురం క్రైం: గత కొంతకాలంగా రిటైర్డ్ పోలీస్ అధికారులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పదవీ విరమణ ఇంక్రిమెంట్ అంశాలకు సంబంధించిన సమస్యలను తీర్చాలని కోరుతూ రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం నాయకులు మంగళవారం ఎస్పీ జగదీష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు మహబూబ్ సాహెబ్ (భాష) మాట్లాడుతూ 1961 నుండి 1975 వరకు రిక్రూట్ కాబడిన పోలీస్ సిబ్బంది ప్రొబేషన్ కాలానికి సంబంధించిన యాన్యువల్ ఇంక్రిమెంట్, వెయిటేజ్ ఇంక్రిమెంట్ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. అంతేకాకుండా జిల్లాలో రిటైర్డ్ పోలీస్ అధికారులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ గారికి విన్నవించారు. ఇందుకు జిల్లా ఎస్పీ గారు సానుకూలంగా స్పందిస్తూ పరిశీలించి పరిష్కారం చూపుతామని తెలిపారు. కార్యక్రమంలో అధికారుల సంఘం నాయకులు నూర్ మహమ్మద్, భీమప్ప, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

అనంత బాలోత్సవంలో ఉత్తమ ప్రతిభకు పురస్కారాలు

విశాలాంధ్ర–గుత్తి: అనంతపురం నగరంలో 14న నుండి 16 వరకు జరిగిన అనంత బాలోత్సవం పిల్లల పండుగలో 2025 కార్యక్రమంలో భాగంగా గుత్తి బాలికల ఉన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థులు గీతాంజలి, మహేశ్వరి, శ్రీ అక్షయ అత్యంత ప్రతిభ కనపరిచారు. వారు డీఈవో ప్రసాద్ బాబు చేతులు మీదుగా మెమొంటోలు సర్టిఫికెట్లు అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, గైడ్ టీచర్ రాధిక తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 160 పాఠశాలలు అంతేకాకున్నట్టుగా దాదాపుగా 5000 పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, సోషల్ మీడియాను సరిగా ఉపయోగించకపోతే ఎలాంటి అనర్థాలు జరుగుతాయి అనే అంశంపై స్పీచ్లో, వ్యాసరచన, వార్త రచన,మట్టి బొమ్మల తయారీ విభాగంలో ప్రతిభ కనబరిచి విద్యార్థినులకు సర్టిఫికెట్లు, మెమొంటోలు రావడం ఎంతో గర్వకారణమని హెచ్ఎం ఉషారాణి, నాగవేణి, గోపమ్మ, భాగ్య, సరోజ, ప్రశాంతి, కళ్యాణి,శారదమ్మ, మాధవి, స్వర్ణ, తబిత, పద్మ, శ్యామల, నజీర, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలికల పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు చేతుల మీదుగా మెమొంటో సర్టిఫికెట్ అందజేసి అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల భాగస్వామ్యం కూడా చాలా గొప్పగా ఉందని, తల్లితండ్రులు కూడా విద్యార్థులను ప్రోత్సహించడంపై పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంపనూరు ఆలయంలో పూజలు చేయించిన ఎస్పీ, సినీ నటుడు

విశాలాంధ్ర–ఆత్మకూరు: ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా ఎస్పీ పి జగదీష్, సినీ నటుడు విజయ సూర్య ఉమామహేశ్వర రాజు మంగళవారం విడివిడిగా విచ్చేసి స్వామివారికి పూజలు చేయించారు. ఎస్పీ పి.జగదీష్ మొట్ట మొదటిసారిగా మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి పంపనూరు ఆలయంలో పూజలు చేయించారు. అనంతరం మంగళవారం మధ్యాహ్నం సినీ నటుడు ఆది శంకరాచార్య చిత్ర హీరో విజయ సూర్య ఉమామహేశ్వరరాజు ఆలయానికి విచ్చేసి పూజలు చేయించారు. ఆలయ ఈవో బి బాబు వారికి ప్రత్యేక స్వాగతం పలికి పూజలు చేయించి శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేశారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర అన్నదాన సమితి సభ్యులు అన్నదానం నిర్వహిస్తుండడం పట్ల సంతృప్తి చెంది అన్నదాన సమితి సభ్యులు సత్య రంగయ్య తదితరులను అభినందించారు.

ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు కార్డు తప్పనిసరి

వ్యవసాయ శాఖ ఏడీఏ పద్మజ

విశాలాంధ్ర–ఉరవకొండ: మండలంలోని వెలిగొండ గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించి వ్యవసాయ శాఖ ఏడిఏ పద్మజ రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు మాట్లాడుతూ ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం రైతు సేవ కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడాలని విచక్షణ రహితంగా ఎరువుల వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శుభకర మాట్లాడుతూ ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అమలుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని తెలియజేశారు. శనగ పంటలో ఎండు తెగులు ఎక్కువగా గమనించామని, ప్రతి రైతు పంట మార్పిడిని విధిగా పాటించాలన్నారు. ఎండు తెగులు నివారణకు పశువుల ఎరువుతో ట్రైకోడెర్మా వీడిని కలిపి వేసుకోవాలని, కంది పంటలో అధిక దిగుబడులు సాధించడానికి నూతన వంగడాల సాగు ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భరత్, ఆత్మ బిటియం కిన్నెర, రైతు సేవ కేంద్రం సిబ్బంది లీల, లక్ష్మి దేవి రైతులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ విద్యా సంస్థలను సీజ్ చేయాలి..

- ఎస్ఆర్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి
- విద్యార్థి మృతిదేహంతో కళాశాల గేటు వద్ద ఆందోళన
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి

విశాలాంధ్ర–అనంతపురం క్రైం : అనంతపురం నగర శివారులోని రుద్రంపేట బైపాస్ ఆలమూరు రోడ్డులో ఉన్న ఎస్సార్ జూనియర్ కళాశాల బాయ్స్ హాస్టల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీకాంత్ మృతికి కారణమైన కళాశాల యాజమాన్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ విచార సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కళాశాలలో చదువుతున్న శ్రీకాంత్ హాస్టల్ క్యాంపస్ నుండి రాత్రి బయటకు వెళ్లి ఉదయాని కల్ల పక్కన ఉన్న దానిమ్మ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. దీంతో విద్యార్థి మృతదేహాన్ని కళాశాల గేటు ఎదుట ఉంచి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు, కుల్లాయిస్వామి మాట్లాడుతూ ఎస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థి మరణానికి కారణమైన యాజమాన్యంపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆర్.ఐ.ఓ స్పందించి విద్యార్థి మృతికి కారణమైన ఎస్సార్ విద్యాసంస్థలను సైజ్ చేయాలని డిమాండ్ చేశారు. నిన్న రాత్రి 10 గంటల నుంచి కనపడక పోయినా కూడా కళాశాల యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఉదయం లేవగానే కొంతమంది విద్యార్థులు అక్కడ చూస్తే విద్యార్థి శవమై చెట్టుకు ఉరివేసుకొని కనిపించాడని పేర్కొన్నారు. విద్యార్థి తండ్రి అక్కులప్ప, తల్లి లక్ష్మీదేవి పేద కుటుంబం మని, వ్యవసాయం పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఫీజులు వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ విద్యార్థి రాత్రి ఎక్కడికి వెళ్ళాడు, ఉన్నాడా లేదా అని చూసుకోవాల్సిన బాధ్యత విద్యాసంస్థల యాజమాన్యానికి లేదా అని మండిపడ్డారు. జిల్లాలో ఇప్పటికే నలుగురు విద్యార్థులు మరణించినప్పటికీ జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు విద్యా సంస్థపైన చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థులు చనిపోవడానికి ప్రధాన కారణం కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల ఒత్తిడి చదువుల ఒత్తిడే అన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే ఎస్సార్ విద్యా సంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, మంజునాథ్, ఎస్కే యూనివర్సిటీ కార్యదర్శి రమణయ్య, నాయకులు సాయి, రోహిత్ పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనతోనే ఉద్యోగ ఉపాధి కల్పన..

– రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షరీఫ్

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం : విభజిత రాష్ట్రంలో పేద ప్రజలను ఆదుకోవడానికి 2014 – 19 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అనేక పరిశ్రమలు స్థాపించిందని ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అంధకారంలోకి రాగానే అంధకారంలోకి నెట్టిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదా రు షరీఫ్ అన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం వచ్చిన ఆయన స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబుతో కలిసి మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం లో అరాచకాలు చేశారని ఉపాధి కల్పన లేకుండా చేశారని ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక పరిశ్రమలు తీసుకొచ్చామని 90 శాతం ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉచిత గ్యాస్ సిలిండర్, వృద్ధులకు వికలాంగులకు రెట్టింపు చేసిన పింఛన్ పంపిణీ అందించామని చెప్పారు. రాబోవు రోజుల్లో రైతు భరోసా, విద్యార్థులకు ఇచ్చే సహాయం అందిస్తామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను వైసీపీ ప్రభుత్వం ప్రవేటు పరం చేయాలని చూస్తే, తాము అధికారంలోకి రాగానే కేంద్రప్రభుత్వంతో మాట్లాడి 11400 కోట్ల ఆర్థిక ప్యాకేజీ తీసుకువచ్చి ప్రైవేటీకరణ కాకుండా చేశామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం 40కి పైగా పరిశ్రమలు త్వరలో ప్రారంభం కానున్నాయని తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు త్వరలో భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. రాయలసీమకు తాగునీరు, సాగునీరు తీసుకురావడానికి నదుల అనుసంధానం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ముస్లింల కోసం అనేక సబ్సిడీ పథకాలు తెచ్చామని, హజ్ భవనం నిర్మాణంతో మైనార్టీల పట్ల తెలుగుదేశం పార్టీకి అంకితభావం ఉన్నట్లు నిరూపించామన్నారు. ముస్లింల కోసం మసీదులు, స్మశాన వాటికలు, ఈద్గాలను అవసరమైన చోట నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, టీడీపీ నాయకులు రామమోహన్ చౌదరి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో అవినీతి

విశాలాంధ్ర–గుంతకల్లు : మండల పరిధిలోని కదిరిపల్లి గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనుల్లో అవినీతి వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు 23– 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డకౌట్ ఫండ్ కార్యక్రమంలో భాగంగా గత వారం రోజుల క్రితం 85 మందికి ఉపాధి హామీ కల్పించారు. అయితే క్షేత్ర సహాయకుడు చేసిన నిర్వాకం కనీసం ముగ్గురు కూడా పనిచేయలేదని, అధికార పార్టీని అడ్డుపెట్టుకొని 150 పని దినాలు కల్పించినట్టుగా రికార్డ్ సృష్టించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించినప్పుడు గతంలో చేసిన పనిని వర్క్ డిమాండ్ చేసి. జాబ్ కార్డుల లబ్ధిదారుల తో లాలూచీపడి అవినీతికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదే విషయం సంబంధిత అధికారులను వివరణ కోరగా గతంలో చేసిన పనులకు ఇతని చేపించిన పనులు బిల్లును నిలిపివేయాలని ఆదేశించినట్లు తెలిపామన్నారు.
టెక్నికల్ అసిస్టెంట్ క్షేత్రస్థాయిలో లేకపోవడం, వర్క్ డిమాండ్ వెయిట్ చేసినప్పుడు పాత లొకేషన్ అని కూడా చూడకుండా అప్రూవ్ చేసిన అధికారులు కూడా ఇతడితో లాలూచీ పడినట్టు తేటతెల్లమవుతుంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన పనుల్లో ఇతను చేపిస్తూ అనవసరంగా ప్రజలను మభ్యపెడుతూ అవినీతికి పాలపడుతున్నాడు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన క్షేత్ర సహాయకుడు పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు కనీసం పనులు కూడా పరిశీలించకపోవడం శోచనీయం.

రీ సర్వేని పరిశీలించిన ఆర్డీఓ శ్రీనివాస్..

విశాలాంధ్ర–యాడికి : గుంతకల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ యాడికి మండలం చందన రెవెన్యూ గ్రామంలోని దయ్యాలమడుగు గ్రామ సర్వేనెంబర్ 435 లో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించి సర్వే గ్రామ టీమ్లకు సలహాలు సూచనలు . తెలియజేశారు గ్రామ రైతులకు కూడా రీ సర్వే ప్రాముఖ్యతను తెలియజేస్తూ భూమికి గల ఏ సమస్య అయినా రీ సర్వేలో పరిష్కరించుకోవడానికి అవకాశం కలదని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే గుంతకల్లు చంద్రశేఖర్ రెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ రాజ్ కుమార్, మండల సర్వేయర్ శేష సాయి, గ్రామ రెవెన్యూ అధికారులు నరసింహ రాజు మరియు రాందాస్, గ్రామ సర్వే రాజశేఖర్ రెడ్డి, ఇతర ఇతర సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ల రుణాల దరఖాస్తుల పరిశీలన

విశాలాంధ్ర–పామిడి: మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం బీసీ కార్పొరేషన్, బీసీ, రెడ్డి, కమ్మ, కాపు, కమ్మరి, శాలివాహన నిరుద్యోగ అభ్యర్థుల రుణాల మంజూరు కోసం నిరుద్యోగ యువత సర్టిఫికెట్లను పరిశీలించామని ఎంపీడీఓ తేజోష్ణ,బ్యాంక్ మేనేజరు తెలిపారు. మండల పరిధిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు, ఏపీజీవీబీలో నమోదు చేసుకున్న అభ్యర్థులు ఎంపీడీఓ కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, కులధ్రువీకరణ పత్రాలు, చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు పరిశీలించారు.

రైతు ఎంసి గంగన్నకు న్యాయం చేయండి

విశాలాంధ్ర–ఉరవకొండ: వజ్రకరూరు మండలం పిసి కొత్తకోట గ్రామానికి చెందిన ఎంసీ గంగన్న కు న్యాయం చేయాలని దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు మీనుగా గోపాల్ సుజలాన్ విండ్ పవర్ కంపెనీ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం గోపాల్ కంపెనీ నిర్వాహలను కలిసి మాట్లాడుతూ ఎంసీ గంగన్న తండ్రి హరిజన ఓబులేసు పేరిట సర్వే నెంబర్ 278 లో 2.95 ఎకరముల భూమి ఉందని దీన్ని 2011 నందు సుజలోన్ కంపెనీ వారు కొనుగోలు చేశారని ఇందులో హరిజన ఓబులేసు చనిపోయిన తరువాత ఆయన పేరుతో ఉన్న భూమిని వారి సంతానం ఐదు గురు వారసులు ఉండగా వారిలో ఇద్దరు కొడుకులు మాత్రమే సుజాలన్ కంపెనీకి ఆ భూమిని అమ్మారని మిగతావారికి తెలుపకుండా వారి సంతకాలు లేకుండా కంపినీవారు ఆ భూమిని కొనుగోలు చేశారని. దీనిపై ఎంసీ గంగన్న పలుమార్లు ఆఫీసు చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింద న్నారు. నిర్వాహకులు స్పందించి ఎంసీ గంగన్నకు, వారి చెల్లెళ్లు గంగమ్మ, రామక్క లకు తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాదు, కోనాపురం ఎర్రిస్వామి, రాము సాగబండ ఓబులేసు, అశోక్ ఆంజనేయులు పాల్గొన్నారు.

కిషోర్ ఆత్మహత్యకు కారకులైన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర–ఉరవకొండ: పట్టణంలోని కుమ్మరి వీధికి చెందిన కిషోర్ కుమార్ ఈనెల 8వ తేదీన ఇంట్లోఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని, అతని ఆత్మహత్యకు కారుకులైన నలుగురు వ్యక్తులలో దాసరి కేదార్నాథ్, కుమ్మరి హరికృష్ణను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు తెలిపారు. మంగళవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కిషోర్ కుమార్ను నలుగురు వ్యక్తులు డబ్బులు విషయంలో మానసిక శోభకు గురిచేసి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారని అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సదరు కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

నేడు బీసీ రుణాల లబ్ధిదారులు ఎంపిక

విశాలాంధ్ర–గుంతకల్లు రూరల్ : మండల పరిధిలో ఉన్న 135లకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లుగా ఎంపీడీవో శ్రీకాంత్ చౌదరి మంగళవారంవిలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 132 మంది బీసీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, రేపు ఇంటర్వ్యూలు ఉంటాయని సంబంధిత సెక్రటరీలు అందుబాటులో ఉంటూ ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

నేడు అభ్యర్థులు హాజరు కావాలి

విశాలాంధ్ర–ఉరవకొండ: మండలంలో వివిధ కులాల వారు కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలనకు హాజరు కావాలని ఎంపీడీవో రవిప్రసాద్ తెలిపారు. మంగళవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10:30 గంటలకు దరఖాస్తుల పరిశీలన ప్రారంభమవుతుందని ఉదయం ఉరవకొండ టౌన్ అభ్యర్థులు మధ్యాహ్నం మిగిలిన అన్ని గ్రామ పంచాయతీలు సంబంధించిన అభ్యర్థులు హాజరు కావాలన్నారు ఆధార్, రైస్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్, ఓబి ఎంఎంఎస్ దరఖాస్తుతో హాజరు కావాలన్నారు.

కుంభమేళాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాపు

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: మండలం రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాపు రామచంద్రారెడ్డి తన కుటుంబంతో కలిసి ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్రాజ్లో పర్యటించారు. మహా కుంభమేళా సందర్భంగా ఆయన తన సతీమణి కాపు భారతితో కలిసి త్రివేణి సంగమం వద్ద ఉన్న స్నాన ఘట్టంలో పవిత్ర స్నానం ఆచరించారు. గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం అన్నారు. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం అని తెలియజేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 19, ఫిబ్రవరి 2025

హాస్టల్ విద్యార్థిని పరామర్శించిన సీపీఐ నాయకులు..

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని మందలపల్లి బిసి బాలుర వసతి గృహంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి శత్రు సింహ పై చేయి చేసుకున్న హాస్టల్ వర్కర్ నాగేంద్ర పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థి ఇంటికెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజవర్గ కార్యదర్శి ఆర్.జి.పవిత్ర ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర మాట్లాడుతూ గుడిబండ మండలంలోని మందలపల్లి లోని బిసి హాస్టల్ చదువుతున్న విద్యార్థి శత్రుసింహ పై చేయి చేసుకోవడమే కాకుండా బూతు పదజాలంతో దూషించడం ఎంతవరకు న్యాయమని ఏఐఎస్ఎఫ్ గా ఖండిస్తున్నట్లు అలాగే జిల్లా జిల్లా బీసీ శాఖ మంత్రి సవితమ్మ,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఈ విషయంపై జోక్యం చేసుకొని హాస్టల్ వార్డెన్ కేశవప్ప అలాగే అటెండర్ నాగేంద్రను వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్‌గా కోరుతున్నామని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి కదిరి టౌన్ సెక్రెటరీ మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-అమరాపురం : మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పరిధిలో 74 మంది దరఖాస్తు చేసుకోగా 44 మంది ఇంటర్వ్యూలో హాజరైనారు. కెనరా బ్యాంక్ మరియు యూనియన్ బ్యాంక్ పరిధిలో వివిధ కార్పొరేషన్ రుణాల కోసం 104 మందిదరఖాస్తు చేసుకోగా 72 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఏ.ఓ. ఆరాధ్య తెలిపారు ఈ కార్యక్రమంలో హేమావతి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్, అమరాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు అభ్యర్థులు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖైదీల సమస్యలకు ఉచిత న్యాయవాదులను ఏర్పాటు చేస్తాం..

అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం : సబ్ జైలులోని ఖైదీలందరికీ కూడా తమ సమస్యల పరిష్కారం కొరకు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని అనంతపురం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సబ్ జైలును ఆకస్మికంగా తనకి నిర్వహించారు. అనంతరం జైలులో ఉన్న ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడి వారు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. బ్యారెకులు, వంటగది, ఖైదీల గదులు, కార్యాలయ గదులను వారు పరిశీలించారు. అనంతరం ఖైదీల రిజిస్టర్లు వారు తనిఖీ చేశారు. ఖైదీలుగా మీరు సబ్ జైలులో మంచి ప్రవర్తనగా ఉండాలని, కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి వ్యక్తిగా మెలగాలని వారు సూచించారు. నాణ్యమైన భోజనాన్ని ఖైదీలకు వడ్డించాలని, అన్ని సదుపాయాలు సక్రమంగా ఉండే విధంగా చర్యలు గైకొనాలని సబ్జెక్టు బ్రహ్మారెడ్డికి సూచించారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలిగి సబ్జైల్ అధికారి వద్ద మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాలసుందరి, బిల్లే రవీంద్ర, ప్యారా లీగల్ వాలంటీర్ షామీర్ భాష పాల్గొన్నారు.

పెనుకొండ సబ్ జైల్ తనిఖీ

విశాలాంధ్ర-పెనుకొండ: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జి.శివప్రసాద్ యాదవ్ మంగళవారం పెనుకొండ సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేయడమైనది. సబ్ జైలు యందు బ్యారెకులు, టాయిలెట్లు, వంటగది, స్టోర్ రూమ్, రికార్డులు ఖైదీలతో సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలందరూ బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు ఈ కార్యక్రమంలో సబ్ జైల్ ఇంచార్జ్ సూపరింటెంట్ శ్రీనివాసరావు, అశ్వత్థ నారాయణ, రిటైనర్ లాయర్, వై.నరసప్ప ప్యారా లీగల్ వాలంటీర్ పెనుకొండ, అనంతపురం కోర్టు సిబ్బంది, పెనుకొండ లోక్ అదాలత్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నామీద లేనిపోని ఆరోపణలు చేయడం కాదు



విశాలాంధ్ర-పెనుకొండ : నమ్మినందుకు నట్టేట ముంచాడని, సరి కులస్తుడనీ గౌరవమిస్తే మోసం చేసాడని గుంతకల్లుకు చెందిన రియల్టర్ ప్రభాకర్ అన్నారు. మండలంలోని గుట్టురులోని తన నివాసంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కియా పరిధిలోని సర్వే నెంబర్ 433 లో 1,12 సెంట్లు,324 లో 61 సెంట్లు భూమి ఉందని,ఆ భూమి తన సొంత భూమి అని తెలిఆబీపరు. గత ఆదివారం తన భూమిలోకి ముదిగుబ్బకు చెందిన ఎంపీపీ ఆదినారా యణ అనే వ్యక్తి తన అనుచరులతో వచ్చి తనపై మారణాయుధాలతో దాడి చేసి, తన భూమి కి వేసిన కంచెను జేసీబీతో ధ్వంస్వం చేసాడన్నారు. ఈ విషయంపై కియా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసానన్నారు. ఐతే ఆదినారాయణ సోమవారం అనంతపురంలో మీడీయా సమావేశం నిర్వహించి అసత్యాలను, నకిలీ పత్రాలను మీడియాకు చూపించి, తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు పార్టీలు మారుతూ మాజీ మంత్రులనే కాక ఎంతో మంది అధికారులను సైతం భూముల విషయంలో మోసం చేసాడన్నారు. కియా పరిధిలో సమస్య ఉంటే నువు ఎక్కడికో వెళ్ళి మీడియ సమావేశం నిర్వహిస్తె ఎలా ? నీ దగ్గర ఆధారాలు ఉంటే అవి తీసుకుని పెనుకొండకు రా,నువే మీడియా సమావేశం నిర్వహించు నేను వస్తా,లేదా నేను మీడియా సమావేశం నిర్వహిస్తా నువు రా అని సవాల్ విసిరారు,తన సొంత భూమి పై అక్రమ భూ కబ్జాకు వస్తే వదిలే సమస్యే లేదని ప్రభాకర్ తెలిపారు. మంచివాడని కులస్తుడని చేర తీసినందుకు తిన్నింటి వాసాలు లెక్క పెట్టావని మాదిరిగా నేను ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం లేదని నీతి నిజాయితీగా బతుకుతున్నానని నా మీద ఆరోపణలు చేస్తే పుట్టగతులు ఉండవని.. అక్రమాలు అన్యాయాలు త్వరలో ఆధారాలతో సహా బయట పెడతానని పేర్కొన్నారు. నీవు నా భూమిలోకి ప్రవేశిస్తున్నావు నా మీద దౌర్జన్యం చేస్తున్నావు కానీ నేను నిజాయితీగా నా భూమి సర్వే నంబర్ తో సహా చెబుతున్నాను నువ్వు తగిన ఆధారాలు తీసుకొని రా తేల్చుకుందాం అంటూ ప్రభాకర్ ఎంపీపీ ఆదినారాయణపై సవాల్ విసిరారు.

పునాది దశలోనే అభ్యసనలో నాణ్యత పెంచాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట : పిల్లలకు పునాది దశలోనే అభ్యసనలో నాణ్యత పెంచాలని ఎంఈవోలు గోపాల్‌నాయక్, సుబ్బిరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ హైస్కూల్‌లో అంగన్వాడీ టీచర్లకు జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవోలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంగన్వాడీ టీచర్లకు బోధనలో సామర్థ్యం పెరిగితే పిల్లల పునాది దశలోనే వారి అభ్యసనలో నాణ్యత, జ్ఞానం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు నరసమ్మ, లక్ష్మీదేవి, మౌలాబీ,డి ఆర్పీలు చిన్న రెడ్డప్ప, మహేష్ రెడ్డి, నాగేంద్ర, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

విశాలాంధ్ర-గుడిబండ : గుడిబండ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం పెనుగొండ డీఎస్పి వెంకటేశ్వర్లు ఎస్సీ, ఎస్టీ కేసును విచారించారు. కొన్ని రోజుల క్రితం మడకశిర వైసీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ జెడ్పిటిసి జిబి శివకుమార్‌లు గుడిబండ జడ్పిటిసి భూతరాజులతో గొడవ పడ్డారు. అతన్ని దుర్భాషలాడారు. ఈ క్రమంలో జడ్పీటిసి గుడిబండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఈ మేరకు డీఎస్పీ వెంకటేశ్వర్లు ఫిర్యాదుదారుడు, సాక్షులను విచారించారు. డీఎస్పీ వెంట సిఐ రాజ్‌కుమార్, ఎస్ఐ రాజా కుళ్ళయప్ప పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-కదిరి టౌన్ : తలుపుల మండలం ఉన్న అంగన్వాడీ టీచర్లకు తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓలు వెంకట రాముడు, విజయకుమార్ హాజరయ్యారు. పూర్వ ప్రాథమిక విద్య శిక్షణ తరగతులు నిర్వహించి వాట ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నిహారిక, దీప, రిసోర్స్ పర్సన్‌లు రాజా రమణ, అనిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పునాదిదశ నుండే విద్యాభ్యాసం మెరుగుపడాలి

విశాలాంధ్ర - అగళి : పిల్లల్లో బాల్య, పునాదిదశ నుండి విద్యాభ్యాసం మెరుగుపడాలని జడ్పీటీసీ ఉమేష్, ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడులు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి కార్యక్రమం భాగంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఆరు రోజుల శిక్షణ తరగతులను మంగళవారం జడ్పీటీసీ ఉమేష్ ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ రానున్న కాలంలో పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు సమీప పాఠశాలలో ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు బోధన జరుగుతుందన్నారు. హెచ్ఎం వరదరాజులు పాల్గొన్నారు.

ఆడపిల్లల రక్షణకు ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఆడపిల్లల రక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పెదపల్లి ప్రభుత్వ హైస్కూల్లో పుట్టపర్తి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్పీ రత్నా అధ్యక్షతన మహిళలకు భద్రత, భరోసాపై మంగళవారం ప్రభుత్వ బాలికలు, మహిళలకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. ఎస్పీ రత్నా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డిఎం హెచ్ఓ ఫిరోజ్ బేగం, ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి ,సర్పంచ్ మంగ్లి బాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల భద్రతకు సత్య సాయి జిల్లా పోలీసులు చేపట్టిన మంచి కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. మహిళల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఆడపిల్లలను బాగా చదివిం చాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు భవిష్యత్‌లో చదివే తగిన ఆస్తి అని అన్నారు. ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ మహిళల భద్రత కోసం పోలీస్ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. యవ్వనం దశలో ఉన్న విద్యార్థులు గంజాయి, మత్తుకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి అధిరోహించాలని కోరారు. యువతీ యువకులు సెల్ ఫోన్ ప్రపంచంలో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్, ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావుకి మహిళలంతా రుణపడి ఉండాలని సూచించారు. ఉపాధ్యా యులు విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించా ల్సిన అవసరం ఉందన్నారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ నేటి యువతీ యువ కులు మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చెడుకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తుకు చిన్న నాటి నుంచే అలవాటు చేసుకోవాలని కోరారు. అనంతరం కలజాతర ,విద్యార్థుల కళా ప్రదర్శన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

19న 20 సూత్రాల కమిటీ చైర్మన్ పుట్టపర్తికి రాక

విశాలాంధ్ర-పుట్టపర్తి: 20 సూత్రాల కమిటీ చైర్మన్ శ్రీలంక దినకర్ 19వ తేదీన జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని కలెక్టర్ టిఎస్ చేతన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం కడప నుండి బయలుదేరి పుట్టపర్తికి రాత్రి 8 గంటలకు పుట్టపర్తి శాంతిభవనం చేరుకుంటారు.19న ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం వరకు.. జిల్లాలో 20 సూత్రాల అమలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లాకు సంబంధించిన ఎంపీ, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారు.

గురుకులాల్లో ప్రవేశాలు ప్రారంభం

విశాలాంధ్ర-హిందూపురం : బీసీ సంక్షేమ గురుకులాల్లో 2025-26కు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు మొదలయ్యాయి. మార్చి 15 వరకు అప్లై చేసుకోవచ్చని, బాలురకు 1,340, బాలికలకు 1,340 సీట్లు భర్తీ చేస్తారు. పదో తరగతి పాసైన, ఈ ఏడాది పరీక్షలు రాయబోతున్నవారు అర్హులు. 31-8-2025 నాటికి వయసు 17 ఏళ్లకు మించరాదు. కుటుంబ వార్షికాదాయం రూ.లక్షలోపు ఉండాలి. ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష ఉంటుంది.

ధ్రువపత్రాలతో హాజరు కావాలి

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మండల పరిషత్ కార్యాలయానికి హాజరుకావాలని, ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు ఎంపీడీఓ నరేష్ కృష్ణ ప్రకటనలో తెలిపారు.

ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా రైతుల ఆదాయం రెట్టింపు

విశాలాంధ్ర-నంబులపూలకుంట : ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని ఏడీఏ సత్యనారాయణ పేర్కొన్నారు.మంగళవారం మండల పరిధిలోని వంకమద్ది గ్రామ పొలంలో రైతు చంద్ర శేఖర్ వేరుశెనగ పంటను వ్యవసాయ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇండిగ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా మేలైన యాజమాన్య పద్ధతులు విత్తనం నుంచి అమ్మకం వరకు రైతులకు వివరించారు. ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా నాణ్యమైన పంటలు పొంది దానికి విలువ ఆధారిత ఉత్పత్తులను పొంది ఆ ఉత్పత్తులకు ధ్రువీకరణ ద్వారా (స్కోప్ సర్టిఫికేషన్) ఆన్లైన్ మార్కెటింగ్ ద్వారా రైతులు ఆదాయం రెట్టింపు అవుతుందని తెలిపారు. ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా పొందే ఉత్పత్తులలో తక్కువ శాతం క్రిమి, రసాయన అవశేషాలు ఉండడం ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండించాలన్నారు.

ఘనంగా కొల్లాపురి మహాలక్ష్మికి జ్యోతుల ఉత్సవాలు

పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

విశాలాంధ్ర- అగళి : మండల పరిధిలోని నరసంబూది గ్రామంలో మంగళవారం కొల్లాపూరి మహాలక్ష్మికి జ్యోతుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మహాలక్ష్మి జాతర ఉత్సవాలకు సోమవారం సాయంత్రం రత్నగిరి నుంచి అమ్మవారిని వివిధ రకాల పూలు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాలతో మంగళ వ్యాయిద్యాల నడుమ ఊరేగింపుగా నరసంబూది గ్రామానికి తీసుకొచ్చారు. మంగళవారం అమ్మవారికి మహిళలు భక్తి శ్రద్ధలతో జ్యోతులు అర్పించారు. బుధవారం గ్రామంలో వాడవాడలా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. జ్యోతుల ఉత్సవాల్లో మడకశిర ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు హాజరయ్యారు. ఆయనను ఆర్ఆర్ రిజన్సీ నారాయణప్ప, మండల ప్రధాన కార్యదర్శి జయప్పలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్ మండల పార్టీ కన్వీనర్లు కుమార్‌స్వామి, దాసిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జికె ఈరన్న, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కెఎన్ రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, భరత్,మాజీ సర్పంచ్ రవికుమార్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ ఆర్ఆర్ రిజన్సీ అధినేత నారాయ ణప్ప, బిసి సెల్ నాయకులు తిప్పేస్వామి ఆనంద్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర- బత్తలపల్లి: ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్సలు పొందే రోగుల పట్ల, సంబందీకులు పట్ల దురుసుగా ప్రవర్తించిన, విధులలో అలసత్వం వహించిన చర్యలు తప్పవని మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యక్తిగత సహాయకులు హరీష్ బాబు ఆరోగ్య మిత్రలకు సూచించారు.మంగళవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్డిటి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద ఆర్తో వార్డులో చికిత్స పొందుతున్న పోట్లమర్రి గ్రామానికి చెందిన కుమ్మర మదనాపు ఆదినారాయణను బిజెపి నాయకులతో కలిసి హరీష్ బాబు పరామర్శించి ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ సమయంలో ఆరోగ్య మిత్ర బాలాజీ వ్యవహరించిన దురుసు ప్రవర్తనపై హరీష్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సంబంధిత ఆరోగ్య మిత్ర జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవితో ఫోన్లో ఆరోగ్య మిత్ర వ్యవహార శైలిపై వివరణ కోరారు.ఆరోగ్య మిత్ర దురుసు ప్రవర్తన వల్ల, పత్రికలలో ఆరోగ్యశ్రీ అమలుపై వ్యతిరేకత వార్తలు వస్తే మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు చెడ్డపేరు వస్తుందని హెచ్చరించారు. అలసత్వం విడనాడి ఆరోగ్య శ్రీ పథకంకు అపవాదులు రాకుండా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు.

నాయీ బ్రాహ్మణులకు రాజకీయంగా అవకాశం కల్పించాలి



విశాలాంధ్ర-గోరంట్ల: నాయీ బ్రాహ్మణులకు రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఏపీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం కోరారు, మండలంలోని జీనవాండ్లపల్లి వద్ద ఉన్న నాయి బ్రాహ్మణ కమిటీ భవన్ వద్ద గోరంట్ల శివాలయం ట్రస్ట్, గోరంట్ల మండల నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు నాగభూషణం అధ్యక్షతన నాయి బ్రాహ్మణ విజయభేరి సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీటీడీ కమిటీ మెంబర్ వైద్యం శాంతారామ్ హిందూపురం మాజీ పార్లమెంటు సభ్యులు నిమ్మల కిష్టప్ప, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, ఏపీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గోరంట్ల సర్పంచ్ సరోజ నాగే నాయక్, శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవి రాజస్వామి, రాష్ట్ర నలుమూలల నుంచి ఉన్నత స్థాయిలో ఉన్న నాయి బ్రాహ్మణ నాయకులు, గోరంట్ల మండలం నాయి బ్రాహ్మణులు మండల అధ్యక్షులు కమిటీ సభ్యులు అత్యధి సంఖ్యలో హాజరయ్యారు విచ్చేసిన నాయి బ్రాహ్మణులకు డాక్టర్ బి.దేవి రాజస్వామి భోజనం ఏర్పాటు చేశారు. కార్య క్రమంలో బిజెపి మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ,బొట్టు శ్రీనివాసులు,శంకం పాల్గొన్నారు.

పిల్లల్లో నైపుణ్యత పెంపే శిక్షణ లక్ష్యం

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: అంగన్వాడి చిన్నారుల్లో నైపుణ్యతా పెంపుకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతిపై ప్రత్యేక శిక్షణలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ రమణలు ... అంగన్వాడి చిన్నారుల్లో నైపుణ్యత పెంపు, ఆట పాటలతో నూతన విద్యా విధానం, బాల్య సంరక్షణ, పిల్లల అభివృద్ధి అంగన్వాడీ లకు వివరించారు. శిక్షణ తరగతులను జీసీడీఓ సంపూర్ణ సందర్శించారు. ప్రత్యేక శిక్షణను అంగన్వాడి కార్యకర్తలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ లక్ష్యసాధనకు కృషి చేయాలి అన్నారు. ఈ శిక్షణలు ఈనెల 25 వరకు జరుగునున్నట్లు చెప్పారు. జ్ఞాన జ్యోతి శిక్షణ గురించి ట్రైనర్లు రవి, లక్ష్మీ నర్సప్ప, అమర్ నాథ్, రామ్‌కుమార్ వివరించారు.

వ్యక్తిపై కొడవలితో దాడి.. తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- బత్తలపల్లి: మండల కేంద్రంలోని ఉప్పర్లపల్లి క్రాస్ ఆదివారం అర్ధరాత్రి సమయంలో నరేంద్రపై ఇద్దరు వ్యక్తులు వేట కొడవలితో దాడి చేసినట్టు ఎస్సై సోమశేఖర్ తెలిపారు. గుమ్మలగుంట గ్రామానికి చెందిన నరేంద్ర పదిమంది గ్రూప్‌తో డ్రమ్స్ కొట్టుకుంటూ జీవిస్తున్నాడు. కొంతకాలంగా అదే గ్రూపులోని కోడేకండ్ల నారాయణస్వామికి, నరేంద్రకు మనస్పర్థల కారణంగా విడిపోయారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో డ్రమ్స్ ప్రోగ్రాంలో గొడవపడి తమతో పాటు తెచ్చుకున్న కొడవలితో నరేంద్ర తలపై నరకగా నరేంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతనిని బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం సోమవారం పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు రాయించి ఇచ్చాడు. పోలీసులు హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టుగా కేసు చేశారు.

ఎస్సీ ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలో హలుకూరు గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎస్సీ ఎస్టీ కేసు దర్యాప్తు భాగంగా పెనుకొండ డిఎస్పి వై. వెంకటేశ్వర్లు మంగళవారం విచ్చేసి సాక్షులను మడకశిర రూరల్, సీఐ ఏ.రాజుకుమార్ అమరాపురం ఎస్ఐ ఇషాక్ బాషా సమక్షంలో విచారణ చేపట్టారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థినులకు బాల్య వివాహంతో పాటు సైబర్ క్రైమ్ ల గురించి అవగాహన కల్పించారు.

విలేకరిపై దాడి చేసిన హార్డ్వేర్ షాపు యజమానిని వెంటనే శిక్షించాలి..

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం మండలం మనేసముద్రం వద్ద ఉన్న శ్రీపతి ట్రేడర్స్ హార్డ్వేర్ షాపులో మంగళవారం ఉదయం ఐరన్ పైపులు కొనుగోలు చేయడానికి పత్రికా విలేఖరి ప్రశాంత్ ఆర్ టీవి వెళ్లి, వన్ ఇంచ్ ఐరన్ పైపు ఉందా అని షాప్ యజమాని ఐన జీవన్ రెడ్డిని అడుడగా, అతను లేదయ్యా అన్నాడు... పోనీ వేరే సైజు ఉందా అని అడుగా, ఒక్కసారి చెప్తే అర్థం కాదా నీకు ఏమైనా మెంటలా అని పత్రిక విలేకరిపై ఇష్టానుసారంగా దుర్భాషలాడటంతో పాటు దాడి చేశాడు. ఐరన్ కొనుగోలు చేయడానికి వచ్చాను మర్యాదగా మాట్లాడూ నేను రిపోర్టర్ అని చెప్పగా, నువ్వు రిపోర్టర్ అయితే ఏమి.. ఎవడైతే ఏమి అంటూ షాప్ నుంచి బయటికి వచ్చి దాడి చేశాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈవిషయంపై పత్రికా విలేకరి పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని, హిందూపురం పత్రికా విలేకరులు డిఎస్పి కేవీ. మహేష్ కు వినతిపత్రం సమర్పించారు.

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు న్యాయం చేయాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులందరూ కూడా ప్రజలకు న్యాయం జరిగే విధంగా తమ విధులను నిర్వర్తించాలని ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంగళవారం పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రిజిస్టర్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో వారు నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చట్ట ప్రకారమే సబ్ రిజిస్టర్ పనులు చేయాల్సి ఉందని, లంచాలకు అలవాటు పడితే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. తదుపరి నియోజకవర్గంలోని బత్తలపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు చేపట్టాలని తాసిల్దార్‌కు, సిబ్బందికి సూచించారు.

ఆర్డీవో కార్యాలయ ఆవరణలో జనసేన నాయకుడు ధర్నా..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ జనసేన నాయకుడు తొండమాల రవి తన సమస్యను రెవెన్యూ అధికారులు పరిష్కరించకపోవడంతో ఆర్డీవో కార్యాలయ ఆవరణ ఎదుట మంగళవారం నిరసన ధర్నా చేపట్టాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెన్నై కొత్తపల్లి మండలం యాదిండి రెవెన్యూ పరిధిలో ఉన్న తన భూమికి సంబంధించిన వివరాలు వీఆర్వో చంద్ర ఫ్రీ ఓల్డ్ జాబితాలో నమోదు చేయలేదని, పలుమార్లు అక్కడి ఎమ్మార్వోకు, సంబంధిత విఆర్ఓ కు తెలిపిన కూడా నిర్లక్ష్య ధోరణి చేశారని బాధను వ్యక్తం చేశారు. తాను ఫ్రీ ఓల్డ్ చేయడానికి లంచం ఇవ్వలేనని స్పష్టం చేశారు.1978 లో చెన్నై కొత్తపల్లి మండలం యాదిండి పొలంలో నా తండ్రి వీరన్న పేరిటన 4.58 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందని.. 2003కి ముందున్న భూములు 2023లో ఫ్రీ ఓల్డ్ అయ్యాయని తెలిపారు. మాభూమి కలెక్టర్ జాబితాలో సీరియల్ నెంబర్ 592లో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఈ వివరాలను ఫ్రీ ఓల్డ్ లో చేయాలంటే వీఆర్వో చంద్రశేఖర్ తనకు లంచం ఇస్తే చేస్తానని చెప్పాడన్నారు. లంచం ఇవ్వలేదని మనసులో పెట్టుకొని నన్ను సాధించడం ఎంతవరకు సమంజసమని బాధను వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం రీ సర్వే చేస్తున్నారని తెలిసి మళ్ళీ విఆర్ఓ ను అడిగితే పట్టించుకున్న పాపాన పోలేదని వారు తెలిపారు. అందుకే తాను ఆర్డిఓ మహేష్ కు తన సమస్యను తెలుపుకునేందుకు వచ్చానన్నారు. వీఆర్వో చంద్రశేఖర్ బదిలీపై వెళ్లడంతో నా పని కావటం లేదని తెలిపారు. నావద్ద అన్ని రికార్డులు పక్కాగా ఉన్నా కూడా నా భూములను ఎందుకు ఫ్రీ ఓల్డ్ చేయడం లేదో నాకు అర్థం కావడం లేదన్నారు. రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలోని ఏవో కతి జూన్ కుబ్రా సమస్యను అడిగి తెలుసుకుని, విచారణ వెంటనే చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రవి నిరసనను విరమించారు.

భక్తి భావనతోనే మనశ్శాంతి

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రజలందరూ భక్తి భావనతోనే ఉన్నప్పుడే మనశ్శాంతి, చక్కటి సంతోషం, తృప్తి లభిస్తుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పోలమడ రూప రాగిణి, కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ పిన్ను ప్రసాద్, యువజన సంఘం అధ్యక్షులు దేవతా శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం కేపిటివీధిలోని కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో వాసవి మాత ప్రతిష్ట జరిగి 22 సంవత్సరాలు పూర్తి అయి 23వ సంవత్సరములో అడుగు పెట్టిన సందర్భంగా వేడుకలను ఆర్యవైశ్యులు, వాటి అనుబంధ సంస్థ వారు ఘనంగా నిర్వహించుకున్నారు. అమ్మవారికి క్షీరాభిషేకం తో పాటు ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. మూలవిరాట్ అమ్మవారి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాభిషేకముతో పాటు వాసవి పారాయణం, లక్ష్మీ శోభాని పారాయణాన్ని మహిళలు నిర్వహించారు. అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

సజావుగా రుణ దరఖాస్తుల పరిశీలన

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ, కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీసీ లోన్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల విద్యార్హత కుల, ఆదాయం తదితర సర్టిఫికెట్లను ఎంపీడీవో సాయి మనోహర్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బీసీ లోన్లకు 327 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి రోజు 237 మంది లబ్ధిదారులు హాజరయ్యారని చెప్పారు. లోన్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 19వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సబ్సిడీ కోసం కాకుండా ఇండస్ట్రీ యూనిట్ స్థాపించాలన్న ధ్యేయంతో అందరూ ముందుకు రావాలని వారు తెలిపారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లో భాగంగా ఈ లోన్ల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉపాధిని కల్పించుకొని తమ కుటుంబాన్ని పోషించుకునే అవకాశం రావడం శుభదాయకమని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

25న అవతార్ మెహర్ బాబా అవతరణ మహోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పోతుకుంట రోడ్డు, పెనుజూరు కాలనీలో(గిర్రాజు కాలనీ) అన్నపూర్ణేశ్వరి ఆలయం ఎదురుగా గల అవతార్ మెహర్ బాబా సెంటర్లో అవతార్ మెహర్ బాబా 131 వ అవతరణ (జన్మదిన) మహోత్సవ వేడుకలను ఈనెల 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు మెహర్ బాబా సెంటర్ కార్యదర్శి పెనుజూరు రమేష్ సుజాత, నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తోటి వారిని ప్రేమించడమే భగవంతుని ప్రేమించడానికి అత్యంత ఆచరణ సాధ్యమైన విధానమని, మానవసేవే మాధవసేవ అన్న స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అమలు పరచాలని తెలిపారు. ఇతరుల లోపాలను చూడడానికి బదులు, మనకు మనం ఆత్మవలోకనం చేసుకోగలిగినట్లయితే మనము భగవంతుని ప్రేమించినట్లు అవుతుందని తెలిపారు. అవతారుడి అవతరణను సృష్టికి తెలియజేయడమే సేవకుల లక్ష్యము అని తెలిపారు. మెహర్ బాబా జన్మదిన వేడుకల సందర్భంగా ప్రేమిక సహవాసును ఈ నెల 25వ తేదీ మంగళవారం తెల్లవారు జామున 4బీ45 నిమిషాల నుండి మధ్యాహ్నం 1:30 వరకు వివిధ సేవా కార్యక్రమాలు, ప్రేమిక ఉపన్యాసాలు, పాటలు ఉంటాయని తెలిపారు. సప్తవర్ణ పతాకమును ఆవిష్కరించుట, వాటి ప్రాముఖ్యతను తెలియజేయుట, మ్యూజికల్ చైర్స్, హాస్టల్ విద్యార్థులకు బుక్స్ పెన్నులు, బాబా ఫోటో, స్వీటు పంపిణీ చేయుట, స్లిప్స్ కార్యక్రమం, మెహర్ బాబా అవతారుడి అవతరణ విశిష్టత, ముఖ్యములచే సత్య ప్రేమ సందేశములు వినిపించుట, మెహర్‌బాబా సంకీర్తన, ప్రవచనాలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా ఇదే రోజు రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఆదివారం మెహర్‌బాబా సెంటర్‌లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వృద్ధులకు, వికలాంగులకు, ఉచిత వైద్య చికిత్సలతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయబడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున మెహర్ బాబా జయంతి వేడుక అధిక సంఖ్యలో మెహర్ బాబా ప్రేమికులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 19, ఫిబ్రవరి 2025

కంది పంటకు నిప్పు.. భారీగా ఆస్తి నష్టం

విశాలాంధ్ర-గోరంట్ల: ఆరుగాలం శ్రమించి కష్టపడి సాగుచేసిన కంది పంట కు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయి రైతులకు తీరని నష్టం వాటిలిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది, మండలంలోని వానవోలు తండాలో అగ్ని ప్రమాదంతో చేతికొచ్చిన 10 ఎకరాల కంది పంట, నూర్పిడికి ఏర్పాటు చేసిన కందికాయ కుప్పలు కాలి బూడిదయ్యాయి, ఈ సంఘటన గోరంట్ల మండలం వానవోలు తాండ గ్రామ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో చోటుచేసుకుంది, వానవోలు తండాకు చెందిన కుంటి సోమలానాయక్, తిప్పే నాయక్, రామచంద్రనాయక్ లకుచెందిన పది ఎకరాల కంది పంట కోతకు వచ్చింది. అలాగే నూర్పిడికి ఏర్పాటు చేసిన కంది కాయల కుప్పలు అనుకొని పరిసరాల్లో బీడు భూములు ఉన్నాయి, గుర్తుతెలియని వ్యక్తులు ఈ బీడు భూములులో ఉన్న గడ్డికి నిప్పు పెట్టగా దీనికి తోడు గాలులు వీస్తుండడంతో పెద్ద ఎత్తున కంది పంటలకు నూర్పిడి కుప్పలకు నిప్పులు చెలరేగాయి. దీంతో గ్రామస్తులు పరిసర ప్రాంతాల రైతులు నిప్పులు ఆర్పడానికి తీవ్రంగా ప్రయత్నించిన ఫలితం లేకపోయింది, బాధిత రైతులకు లక్షల్లో పంట నష్టం వాటిల్లినట్టు బాధితులు వాపోయారు.రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చత్రపతి శివాజీ జయంతిని జయప్రదం చేయండి

చత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సంఘం

విశాలాంధ్ర-ధర్మవరం: చత్రపతి శివాజీ 398వ జయంతి ఉత్సవ వేడుకలను విజయవంతం చేయాలని చత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సంఘ, సకుల సాలే సమాజము, అంబా భవాని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సాలే వీధిలో గల అంబా భవాని దేవాలయంలో ఈ వేడుకలు పూజలు నిర్వహిస్తామని తెలిపారు. విశిష్ట అతిథిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ కుందా చౌడయ్య, స్వకుల సాలె మహిళా సంఘం అధ్యక్షురాలు గాయ క్వాడే చంద్రకళ, మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ప్రకాష్, అనిల్ కదం, జి.గంగాధర, వెంకటేశులు, సరోధి కృష్ణమూర్తి హాజరవుతున్నట్లు తెలిపారు. జ్యోతి ప్రజ్వలన, శివాజీ చిత్రపటం ఆవిష్కరణ, తదుపరి శివాజీ చిత్రపటంతో బ్రహ్మోత్సవం, గౌట్లుర్‌లో గల విగ్రహానికి చీరాభిషేకం పుష్ప అలంకరణ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జి.గంగాధర్, ఉపాధ్యక్షులు మరాఠా జాదవ్ హరి, సహకార దర్శి జుజారు నాగరాజు, గౌరవ అధ్యక్షులు సరోదే కృష్ణమూర్తి, కేహెచ్. రాజా, కేహెచ్. జగదీష్ పాల్గొన్నారు.

భూముల చదునుకు ఆర్‌డిటి సంస్థ శ్రీకారం

విశాలాంధ్ర-అగళి : అగళి మండలం రామనపల్లి గ్రామంలో, 42 మంది రైతులకు, సంబంధించి భూముల చదునుకు ఆర్‌డిటి సంస్థ శ్రీకారం చుట్టింది. రెండు జేసీబీల సహకారంతో, ప్రతి రైతుకూ 4 గంటల సమయంతో, పొలాల్లోని రాళ్ళు, చెట్లను తొలగించి ఆర్థికంగా భూమి విలువ పెంచుకొని , కుటుంబాలు అభివృద్ధి బాటలో నడుచుకోవాలని, ఏరియా టీమ్ లీడర్ ఓబులేసు పేర్కొన్నారు. మంగళ వారం రామనపల్లిలో, భూఅభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో ప్రారంభించారు. ప్రభుత్వ ఆర్‌డిటి సహకారంతో, గ్రామాల అభివృద్ధి కావాలని, అందుకు, ప్రజలు భాగస్వామ్యంతో, అభివృద్ధి కావచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, నాగమణి, హనుమంత రాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించండి

స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు డిమాండ్

విశాలాంధ్ర-పెనుకొండ: కూటమి ప్రభుత్వము ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ డిఏ లు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీ ఎస్టీఏ) రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సభ్యత్వ నమోదులో భాగంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నరేష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి హెచ్.బాబు తో కలసి పెనుకొండ మండలం నందలి మావటూరు, అడదాకులపల్లి,బండపల్లి, నాగలూరు, రాజేశ్వరి కాలనీ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఆలస్యమైనందున వెంటనే 12వ పిఆర్సీ కోసం కమిటీని వేసి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు.ప్రతి పిఆర్సీ కమిటీ ఏర్పాటు చేయడంలో ఆలస్యం జరగడం వలనఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్స్ ఆర్థికంగా నష్టపోతున్నారని పెరుగుతున్న ధరలకనుగుణంగా డిఏ లు పెంచకపోవడం వలన పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా పెండింగ్ డిఏలు ప్రకటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబందించిన పాత బకాయిలన్నింటిని వీలయినంత త్వరగా చెల్లించాలన్నారు. గత తొమ్మిది నెలల నుండి పెండింగ్ ఉన్న భవిష్య నిధి రుణాలు, ఏపీ జి ఎల్ ఐ మొత్తాలు ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.పదవీ విరమణ చెందిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు తక్షణం సంపాదిత సెలవుల మొత్తం మరియు పిఎఫ్ మొత్తాలు చెల్లించాలన్నారు. వీటికోసం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, ఫించన్ దారులు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రాథమికోన్నత పాఠశాలలను రద్దు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మోడల్ స్కూల్స్ ఏర్పాటుతో పాటు ప్రాథమికోన్నత పాఠశాలలకు పాఠశాల సహాయకులను నియమించి కొనసాగించాలన్నారు.క్లస్టర్ సమావేశాలు సగం రోజు కాకుండా పూర్తి రోజు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నేడు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: బిసి,ఓసీ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అంజినప్ప తెలిపారు. దరఖాస్తుదారులు ఆన్లైన్ అప్లికేషన్ ఫారం,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్హతల సర్టిఫికెట్లు ఒరిజినల్ తో పాటు ఒక సెట్టు జిరాక్స్ తుసుకుని రావాలన్నారు. పై రుణాలు వారి అర్హతలు మరియు బ్యాంకు వారి నియమ నిబంధనలపై ఆధారపడి వుంటాయని, దళారుల మాటలు విని మోసపోరాదని పేర్కొన్నారు.

శివలింగాన్ని నేరుగా తాకిన సూర్యకిరణాలు



విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల కేంద్రంలోని శివాలయంలోని శివ లింగాన్ని సూర్యకిరణాలు నేరుగా తాకిన అపూర్వ సంఘటన మంగళ వారం చోటు చేసుకుంది. ప్రతి సంవత్సరం శిశిర రుతువు, మాఘ మాసం, కృష్ణ పక్షం, షష్టి రోజు సూర్యోదయం సమయంలో ఈ శివాలయంలోని శివలింగంపై సూర్యకిరణాలు నేరుగా తాకుతాయని ఆలయ పూజారి నాగేశ్వర రావు తెలిపారు. శివ మాల ధరించిన భక్తులు ఈ సంఘటన చూసి తన్మయత్వంతో పరవశించి పోయారు. అనంతరం శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారితో పాటు గంగిరెడ్డి, రమేష్, రామాంజులు పాల్గొన్నారు.

నేడు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-నంబులపూలకుంట : బీసీ, ఓసీ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అంజినప్ప తెలిపారు. దరఖాస్తుదారులు ఆన్లైన్ అప్లికేషన్ ఫారం,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్హతల సర్టిఫికెట్లు ఒరిజినల్‌తో పాటు ఒక సెట్టు జిరాక్స్ తుసుకుని రావాలన్నారు. పై రుణాలు వారి అర్హతలు, బ్యాంకు వారి నియమ నిబంధనలపై ఆధారపడి వుంటాయని, దళారుల మాటలు విని మోసపోరాదని పేర్కొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల శిక్షణలో ఎంఈఓలు

విశాలాంధ్ర-బత్తలపల్లి: పిల్లల్లో బాల్య, పునాదిదశ నుండి విద్యాభ్యాసం బలోపేతం కావాలని మండల విద్యా శాఖ అధికారులు చాముండేశ్వరి,సుధాకర్ నాయక్ లు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో జ్ఞాన జ్యోతి కార్యక్రమం భాగంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఆరు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా యం ఈ ఓ లు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం-2020 అమలు లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రముఖ విద్యా సంస్థల సహకారంతో జ్ఞానజ్యోతి పేరుతో అంగన్వాడీ కార్యకర్తలకి 120 రోజులపాటు వివిద రకాల శిక్షణలు అందిస్తుందన్నారు. అందులో భాగంగా మొదటగా అరురోజుల ఈ శిక్షణ ఉందన్నారు. ముఖ్యంగా పూర్వ బాల్యదశ నుండి విద్యపట్ల ఆవశ్యకతను కల్పించేలా ఆటపాట కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలు గా తీర్చిదిద్దాలని కోరారు. రానున్న కాలంలో పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు సమీప పాఠశాలలో ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు బోధన జరుగుతుందన్నారు. ఈ శిక్షణ లో పలు అంశాలపై జిల్లా రీసోర్స్ పర్సన్స్ నాగేశ్వరయ్య, నాగశేషణ, రామ సుబ్బారెడ్డిలు క్షుణ్ణంగా వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయంతి, సరళ, ఐసీడీఎస్ సూపర్వైజర్ దేవమణి బాలిక విద్య ఆవశ్యకతను తెలుపుతూ బాల్యదశలో జరిగే వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు సునీత,వెంకట రమణ, గోవింద రెడ్డి ,ఆపరేటర్ చంద్రయ్యలతోపాటు సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

ఆలయానికి షెడ్డు నిర్మించిన దాతలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయమునకు షెడ్ లేకపోవడంతో భక్తాదులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఆలయ అర్చకులు ద్వారకనాథ్ శర్మ దాతల దృష్టికి తీసుకొని వెళ్లారు. దీంతో దాతలైన కీర్తిశేషులు నిమ్మ నారాయణమ్మ ఈశ్వరప్పల కుమారుడు నిమ్మ చంద్రశేఖర్, ధర్మపత్ని నాగమణి, కుమారుడు వినయ్ సాయి నేరుగా షెడ్డు నిర్మించి ప్రధాన అర్చకులు ద్వారకనాథ్ శర్మకు స్వాధీనం చేశారు. తదుపరి అర్చకులు దాతల పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయంలో దంపతులను వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల శిక్షణలో యంఈఓలు

విశాలాంధ్ర-బత్తలపల్లి: పిల్లల్లో బాల్య, పునాదిదశ నుండి విద్యాభ్యాసం బలోపేతం కావాలని మండల విద్యాశాఖ అధికారులు చాముండేశ్వరి, సుధాకర్ నాయక్‌లు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో జ్ఞాన జ్యోతి కార్యక్రమం భాగంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఆరు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం-2020 అమలులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రముఖ విద్యా సంస్థల సహకారంతో జ్ఞానజ్యోతి పేరుతో అంగన్వాడీ కార్యకర్తలకి 120 రోజులపాటు వివిద రకాల శిక్షణలు అందిస్తుందన్నారు. మొదటగా అరురోజుల ఈ శిక్షణ ఉందన్నారు. ముఖ్యంగా పూర్వ బాల్యదశ నుండి విద్యపట్ల ఆవశ్యకతను కల్పించేలా ఆటపాట కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు. రానున్న కాలంలో పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు సమీప పాఠశాలలో ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు బోధన జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో పలు అంశాలపై జిల్లా రీసోర్స్ పర్సన్స్ నాగేశ్వరయ్య, నాగశేషణ, రామ సుబ్బారెడ్డిలు క్షుణ్ణంగా వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయంతి, సరళ, ఐసీడీఎస్ సూపర్వైజర్ దేవమణి బాలిక విద్య ఆవశ్యకతను తెలుపుతూ బాల్యదశలో జరిగే వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు సునీత, వెంకట రమణ, గోవిందరెడ్డి, ఆపరేటర్ చంద్రయ్యలతోపాటు సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

సూర్యనారాయణ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని బూదగవి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం హుండీ లెక్కింపును మంగళవారం దేవదాయ శాఖ అధికారులు లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ రథసప్తమి సందర్భంగా భక్తులు సమర్పించిన రెండు శాశ్వత హుండీలను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాణి పర్యవేక్షణలో లెక్కించడం జరిగిందన్నారు. భక్తుల నుంచి రూ,85,177లు కానుకలుగా వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిరంజీవి, ఆలయ సిబ్బంది నాగరాజు, పురుషోత్తం, ఆలయ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

చీకోటి ప్రవీణ్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-ఉరవకొండ : చత్రపతి శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకుని గుంతకల్లులో నిర్వహించనున్న బైక్ ర్యాలీలో పాల్గొనడానికి వెళ్తున్న రాష్ట్ర బిజెపి నాయకులు ధర్మ రక్షణ వ్యవస్థాపకులు గోరక్షకులు అయిన డాక్టర్ చీకోటి ప్రవీణ్ కుమార్‌ను మంగళవారం ఉరవకొండలో బిజెపి నాయకులు వాల్మీకి ఇంద్రావతి సురేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికే గజ మాలతో సత్కరించారు. అనంతరం ఆయన బుధగవిలో సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బిజెపి,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-పుట్టపర్తి : నల్లమాడలో కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. మంగళవారం ఉమ్మడి జిల్లా ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ నల్లమాడ గ్రామం లో జనార్ధన ఇంటి దగ్గర అక్రమ మద్యం దాడులు నిర్వహించగా 1152 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మద్య విలువ రూ.68,680 ఉంటుందన్నారు. దాడులలో 10 చక్రవాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యం బాటిల్స్ స్వాదినం చేసుకున్నాము. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఉమామనోహర్ రాజు హెడ్‌కాన్స్టేబుల్ సురేష్ బాబు,ప్రసాద్, నాగభూషణం, కానిస్టేబుల్ నరసింహ రెడ్డి, మురళికృష్ణ, అల్లాబకష్, కుమారిలు పాల్గొన్నారు.

మారెమ్మదేవిని దర్శించుకున్న టిటీడీబోర్డ్ మెంబర్ వైద్యం శాంతారామ్



విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని గుమ్మయ్య గారిపల్లి లో వెలసిన శ్రీమారెమ్మదేవి దేవాలయాన్ని సందర్శించి, తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ మెంబర్ వైద్యం శాంతారాం దర్శించున్నారు,అలాగే శ్రీమారెమ్మదేవి ఆలయంలో శివనంది అవార్డ్,మరియు డాక్టరేట్ అవార్డు గ్రహీత దేవిరాజ్ స్వామితో కలసి ప్రత్యేకపూజలునిర్వహించారు,శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవి రాజస్వామి ఆలయ కమిటీ సభ్యులు పాలసముద్రం గంగాధర్ ఆధ్వర్యంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతా రామ్‌ని శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో శ్రీ మారేమ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, నాగరాజు, పాలసముద్రం గంగాధర్, విశ్వనాథ్, నాగేష్, నారాయణస్వామి, మంజునాథ్ పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు...

విశాలాంధ్ర-కణేకల్లు: నూతన గృహప్రవేశానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, కర్ణాటకలోని హుబ్లీ లో నూతన గృహప్రవేశంకు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు హాజరయ్యారు.. కణేకల్‌కు చెందిన టీడీపీ నాయకుడు వేలూరు మరియప్ప బంధువులకు చెందిన నూతన గృహప్రవేశమునకు మరియప్ప ఆహ్వానం మేరకు విప్ కాలువ హాజరై వారికీ అభినందనలు తెలియజేసారు. అనంతరం వారి బంధువులు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులను వారి బంధువులు స్నేహి తులు అందరూ కలిసి గౌరవ మర్యాదలు సంప్రదాయంలో సన్మానించారు.

వైఎస్ఆర్ కార్యకర్తను పరామర్శించిన మెట్టు గోవిందరెడ్డి..

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ గ్రామంలో మంగళవారం వైఎస్ఆర్సిపి నాయకుడు వీరేష్ కు అనారోగ్యం కాలుకు ఆపరేషన్ చేయడం జరిగింది కావున విషయం తెలుసుకున్న రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి , తనయుడు యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి కలిసి పరామర్శించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి, పార్టీ నాగిరెడ్డి ,ఆది సద్గురు, చంద్రశేఖర్ రెడ్డి, హనుమంతరావు, కల్యకుర్తి భాస్కర్ రెడ్డి ,మారన్న తది తరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ ప్రాముఖ్యతపై అవగాహన

విశాలాంధ్ర-అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇంగ్లీష్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఇంగ్లీష్ పండుగ,బుధవారం హిందీ పండుగ, 21న శుక్రవారం తెలుగు పండుగ జరుపు కోవాలని ప్రభుత్వం ఆదేశించిందని ఎం ఇ ఓ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఈ పండుగల వలన భాష నైపుణ్యాలు పెరుగుతాయని చెప్పారు. ఇంగ్లీష్ ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులు తయారు చేసిన చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రుద్ర కోటి సదా శివంకు ఘన సన్మానం

విశాలాంధ్ర-గోరంట్ల : పట్టణంలోని నాయి బ్రాహ్మణ సంఘం అధ్యర్యంలో నాయి బ్రాహ్మణ కమిటీ హాల్‌లో జరిగిన జిల్లా జయభేరి కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రుద్ర కోటి సదా శివం ముఖ్య అతిథులుగాహాజరయ్యారు,కార్య క్రమం అనంతరం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ ఆహ్వానం మేరకు పట్టణం లోని ఆయన స్వగృహం నందు తేనీటి విందుకు హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన కు ఘనంగా పూల మాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు, అలాగే గతంలో రుద్ర కోటి సదా శివం తిరుపతి బీసీ సెల్ అధ్యక్షులుగా పని చేసి మంచి సేవలు అందించడం పట్ల కొనియాడారు,ఈ కార్య క్రమంలో నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు రామాంజి నేయులు,డైరెక్టర్ ఆదినారాయణ, సాధికార కమిటీ డైరెక్టర్, ఆనంద్, మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, నియోజక వర్గ డైరెక్టర్ త్యాగరాజు, మాజీ వార్డు మెంబర్ నాగరాజు,బ్యాంక్ రామకృష్ణ, స్టూడియో త్యాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు రేపు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-అగళి : బిసి, ఓసీ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో యాదవేంద్ర తెలిపారు. దరఖాస్తుదారులు ఆన్లైన్ అప్లికేషన్ ఫారంతోపాటు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,విద్యార్హతల సర్టిఫికెట్లు ఒరిజినల్ తో పాటు ఒక సెట్టు జిరాక్స్ తీసుకుని రావాలన్నారు. పై రుణాలు వారి అర్హతలు బ్యాంకు వారి నియమ నిబంధనలపై ఆధార పడి వుంటాయని, పేర్కొన్నారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్ అధికారులు సర్టిఫికెట్ లను పరిశీలిస్తారన్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు దారులు ధ్రువపత్రాలతో హాజరు కావాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించు బ్యాంకర్ల సమావేశంలో దరఖాస్తుదారుల ధ్రువపత్రాలను పరిశీలించనున్నారు కావున దరఖాస్తుదారులు ధృవపత్రాలతో హాజరుకావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ కృష్ణ ప్రకటనలో తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లి పంచాయతీ పాయగట్టుపల్లిగ్రామానికి చెందిన నాగేశ్వరావు అని వ్యక్తికి ఆరోగ్యరీత్యా సీఎంఆర్ ఫండ్ కింద 37వేల రూపాయల చెక్కును, ధర్మవరం మంత్రి కార్యాలయం నందు మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు అందజేశారు.

అంగనవాడి టీచర్లకు శిక్షణ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అమరాపురం, గుడిబండ, అంగనవాడి టీచర్లకు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మంగళవారం టీచర్లకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ రవిచంద్ర కుమార్, హెడ్మాస్టర్ గోవిందప్ప, ఎం ఆర్ పి లు లోకేష్ కృష్ణ, హరికృష్ణ, గోపాల్ పూర్వ ప్రాథమిక విద్య శిక్షణ తరగతులు నిర్వహించి వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలు మంజూరు

ఈ నెల 20, 21న ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బి.సి. కార్పొరేషన్ ద్వారా 2024-2025 ఆర్థిక సంవత్సమునకు బి.సి/ఈ.బి.సి/కమ్మ/రెడ్డి/త్రియ/వైశ్యా/బ్రాహ్మణ కులముల మరియు కాపు (బలిజ) కులముల వారికి కార్పొరేషన్ ద్వారా ముదిగుబ్బ మండలంలోని నిరుద్యోగ యువత యువకులకు స్వయం ఉపాది సబ్సిడీ ఋణాల మంజూరు అయునవి. బి.సి.. కార్పొరేషన్వారి సూచనల మేరకు ముదిగుబ్బ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో ఏ పీ ఓ బి ఎం ఎం సైట్ ద్వారా 30.01.2015 మరియు 15.02.2025తీదీ వరకు అర్జీ దారులు సబ్సిడీ లోన్ల కొరకు దరఖాస్తు చేసుకున్నవారు. ఈనెల 20.02.2025 21.02.2015 ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00గం వరకు ముదిగుబ్బ మండల ప్రజా పరిషత్తు కార్యాలయము నందు సంబందిత బ్యాంకు మేనేజర్లు అర్జీ దారుల ధ్రువపత్రాలను పరిశీలించబడును. కావున దరఖాస్తు దారులందరు ఎంపీడీవో కార్యాలయానికి తప్పక హాజరు కావాలని తెలియజేశారు. లబ్ధిదారులు ఇంటర్వ్యూకు హాజరు అయ్యేటప్పుడు మీరు అప్లై చేసిన పేపరు అప్లికేషన్,ఆధార్ కార్డు,రేషన్ కార్డు, కుల దృవీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్సు, ఇతర డాక్యుమెంట్స్ తీసుకొని రావాలని ఎంపీడీవో దివాకర్ పేర్కొన్నారు

వ్యక్తిపై కొడవలితో దాడి.. వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- బత్తలపల్లి: మండల కేంద్రంలోని ఉప్పర్లపల్లి క్రాస్ ఆదివారం అర్ధరాత్రి సమయంలో నరేంద్ర అనే వ్యక్తిపై ఇద్దరు వ్యక్తులు వేట కొడవలితో దాడి చేసినట్టు ఎస్సై సోమశేఖర్ తెలిపిన వివరాల మేరకు గుమ్మలగుంట గ్రామానికి చెందిన నరేంద్ర పదిమంది గ్రూప్‌తో డ్రమ్స్ కొట్టుకుంటూ జీవనం సాగించేవారు. కొంతకాలంగా అదే గ్రూపులోని కోడేకండ్ల నారాయణస్వామికి, నరేంద్రకు మనస్పర్థల కారణంగా విడిపోయారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో డ్రమ్స్ ప్రోగ్రాం గొడవపడి తమతో పాటు తెచ్చుకున్న కొడవలితో నరేంద్ర తలపై నరకంగా నరేంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతనిని బత్తలపల్లి ఆర్ డి టి ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం సోమవారం పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు రాయించి ఇచ్చాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టుగా కేసు నమోదు చేశారు.